మామూలుగా దానివేపు చూసిన కృష్ణమూర్తి వెంటనే నిలువెల్లా వణికిపోయాడు. చూస్తున్నది కలా, నిజమా అన్న సంధిగ్ధంలో క్షణంసేపు అయోమయంగా కనిపించాడు. ఆ తర్వాత దిక్కులు పిక్కటిల్లేలా "బాబూ" అని అరిచిన అరుపుని సంస్కారం కప్పేసింది. అరుపుని ఆపగలిగింది కానీ, ప్రేమని ఆపలేకపోయింది, పోయిన ఒక్కగా నొక్క కొడుకునీ చేతుల్లోకి తీసుకుని హృదయ విదారకంగా రోదించసాగాడు. మిగతా స్టాఫ్ ప్రేక్షకుల్లా దూరం నుంచి సానుభూతితో చూడ్డం తప్ప ఓదార్చే సాహసం చేయలేకపోయారు.

విహారి స్థబ్దుడై నిలబడి వున్నాడు. ఆ తండ్రి పద్మాకర్‌ని ఎంతగా ప్రేమిస్తాడో అతడికి తెలుసు. ఒక్కగానొక్క కొడుకు ఏదడిగితే అది కాదనకుండా పెంచాడు. భార్యపోయిన తర్వాత కొడుకే అతడికి ప్రపంచం అయ్యాడు. వృత్తి, కొడుకు తప్ప డక్టార్ దయానంద కృష్ణ మూర్తికి ప్రపంచంలో మరేమీ లేవు. ఇప్పుడు వృత్తికోసం కొడుకుని వదులుకోవలసి వచ్చింది.

విహారి మనసంతా శూన్యత అవరించింది. పద్మాకర్ గొప్ప తెలివైనవాడు కాకపోవచ్చు, గొప్పగా చదువుకుని వుండకపోవచ్చు. కాని అతడి హృదయం కోమలం. నవ్వు అతడి ఆభరణం. అసలు బాధంటే ఏమిటో తెలియనట్టు నిష్కల్మషంగా నవ్వుతూ వుండేయగలగడం ఎంత మందికి సాధ్యమవుతుంది? ఎంతో పెద్ద వేదాంతులకీ, చాలా అదృష్టవంతులకీ తప్ప మామూలువారికి వీలవదు.

అతడికి 'ఏమిటీ ప్రపంచం' అనిపించింది. చనిపోయిన వినీల్ గుర్తొచ్చాడు. అప్పుడు వినీల్ ..... ఇప్పుడు పద్మాకర్ ..... పంజాబులో చనిపోతూన్న అమాయక రైతులకి ప్రతీకలు. తమ తప్పు లేకుండా టెర్రరిస్టులు ఆడే ఆటలో బలి అయిన పావులు.

అతడి కళ్ళల్లో నీళ్ళు నిలిచాయి.

అచేతనమైన పద్మాకర్‌ని చూడబుద్ధి కాలేదు. "ఇదంతా నీవల్లే. నీవల్లే" అని తన స్నేహితుడు వేలెత్తి చూపుతున్నట్టు అనిపించింది. ప్రేమ అన్నది చివరి చూపులో వుండదు. సంవత్సరీకంనాడు మాత్రమే గుర్తొచ్చేది కాదు. అతడు తన గుండెల్లో ఉంటాడు. తన కనుపాపలో ఉండే స్నేహితుడ్ని చూడడం కోసం స్ట్రెచర్ దగ్గరికి వెళ్ళడం దేనికి?

ఒక రకమైన వేదాంతంతో కూడిన నిర్లిప్తభావం మనసంతా నిండిపోగా అతడు బయట వరండాలోకి వచ్చాడు. అక్కడ రెయిలింగ్‌కి ఆనుకుని నిలబడి వున్నది ప్రవల్లిక. ఆకతాయి కుర్రవాడు కాటిల్ బాల్‌తో కొడితే నెలరోజులు రెక్కలురాని పక్షిపిల్ల నేల వాలిపోగా కొమ్మమీద నుంచి దానివైపే జాలిగా చూస్తూ నిస్సహాయంగా కూర్చున్న జంట పక్షుల్లా వున్నారు వాళ్ళిద్దరూ. పత్రతృణ సస్యాలు పెనుగాలికి కొట్టుకుపోగా, క్రిందికి వ్రేలాడి వర్షమేఘంలా ఆత్మ విడిచిపోయిన శరీరం, వేదనతో బరువెక్కిన నిశ్శబ్దం, దుఃఖాశ్రువుల్ని జపమాల చేసుకుని తిప్పే ఋషిలాంటి కాలం ....."

"ఇదంతా నీ తండ్రే ..... నీ తండ్రే చేశాడు " హిస్టీరిగ్గా నిశ్శబ్దంగా బ్రద్దలు చేస్తూ

ఆనందం - మీ కుటుంబం సంతోషం  పాడు చేయటానికి ఇష్టం లేకపోయింది. ఇప్పుడు నేనిక ఇదంతా దాచలేను. నా కుంటుంబాన్ని సర్వనాశనం చేసిందీ - ఆ రోజు స్టేజీమీద పిస్టల్ మార్చి నిన్ను జైల్లోకి పంపాలనుకున్నదీ - ది గ్రేట్ లాయర్ పరమేశ్వరం - నీ తండ్రి! నన్ను క్షమించు! నీకీ విషయం తెలియకముందే నిన్ను రక్షించుకోగలను అనుకున్నాను. స్వామి అంతమైతే, నీ తండ్రి నీకు మిగుల్తాడనుకున్నాను. నేనెంత నిస్సహాయురాలినో నాకిప్పుడు అర్థమైంది. నిన్నూ-నన్నూ చంపి మాఫియాకి చట్టబద్ధమైన రక్షణ కల్పించాలన్న ప్లాన్ చేస్తున్నది నీ తండ్రి ..... !”

ఆవేశంగా చెపుతున్నదల్లా - “నాకు తెలుసు” అని కామ్‌గా అన్న అతడి మాటలకి విస్తుబోయింది.

“అవును ప్రవల్లికా! అరగంట క్రితమే నా తండ్రి నిజస్వరూపం నేను చూశాను. పద్మాకర్‌ని చంపడానికి ప్లాన్‌చేసింది అతడే. టెర్రరిస్టులు ఊరికే బెదిరించారనీ, చెప్పింది చేస్తారనీ అతడు నిరూపించాడు. నేను సిగ్గుపడుతున్నాను ప్రవల్లికా! ఇంతకాలం ఇంత తెలివయినవాడు నా తండ్రి అయినందుకు ఎంతో సంతోషించాను. ఇప్పుడు సిగ్గుపడుతున్నాను---”

* * * *

విహారి ఇంటికొచ్చేసరికి తల్లిలేదు. పద్మాకర్ మరణం వర్ధనమ్మకి పిడుగుపాటులా తగిలింది. అతడిని స్వంత కొడుకులాగానే చూసుకుంది. నిజానికి విహారిది కాస్త రిజర్వ్‌డ్ టైమ్ అయితే, పద్మాకర్ దానికి పూర్తి వ్యతిరేకం. వంటింటిలో చేరి మూకుడులో వేపుడు ముక్కలు తింటూ కబుర్లు చెప్పేటంత చనువు ఉంది. అటువంటి పద్మాకర్ మరణించాడని తెలియగానే ఆమె ఆస్పత్రికి బయలుదేరింది.

ఇంట్లో పరమేశ్వరం ఒక్కడే వరండాలో కూర్చుని పుస్తకం చదువుకుంటున్నాడు. జరిగిన ఈ ఘాతుకం తాలూకు ప్రభావం అతడి మీద ఏమీలేదు.

“కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ పరమేశ్వరం” అన్న మాటలకు తలెత్తాడు. విహారి తననే చూస్తూ కనిపించాడు. ఆవేశాన్ని బలవంతాన అణుచుకుంటున్నట్టు తోచాడు.

కొడుకు భావం కాస్త అర్థమైంది- కాస్త  కాలేదు. “అదేం సంభోదన?” అన్నాడు.

“నువ్వు చేసిన పనికి నిన్ను ఒరేయ్ అని పిలవాలి నాన్నా! పేరుతో పిలిచి గౌరవమిచ్చాను. సంతోషించు”

“ఓహో! ఇదే నాటకంలో డైలాగు!” వెటకారంగా అన్నాడు.

“నాన్న పాత్రలో నువ్వాడుతూన్న నాటకంలో క్లెయిమాక్స్ డైలాగు”

“చాలా గొప్పగా మాట్లాడుతున్నా ననుకుంటున్నావేమో!నేను నీ తండ్రిని అన్న విషయం మర్చిపోకు”

“తల్లిదండ్రులందరూ సిగ్గుపడవలసిన మాట అన్నావ్ పరమేశ్వరం! ‘తండ్రి’ అన్నది చాలా గౌరవమైన పదం! ఒక డబ్బున్న అమ్మాయిని వలవేసి, పట్టుకుని పెళ్ళి చేసుకుని ఆమెని

వెళ్ళిపోయావు. అటువంటి నీకు ఇప్పుడు తండ్రి అన్న పదం గురించి మాట్లాడే హక్కు ఎక్కడుంది?"

"ఓ ..... నీకు చాలా విషయాలు తెలుసే!"

"చాలా ఆలస్యంగా తెలిశాయి. అదే విచారం ఎంత మురిసి పోయాను నాన్నా నిన్ను చూసుకుని! ఎప్పుడూ నిశ్శబ్దం తాండవించే ఈ ఇంటిలోని ఒక అపురూపమైన వ్యక్తి ప్రవేశించాడనుకున్నాను. ఇన్నాళ్ళూ ప్రాణంలో ప్రాణంగా పెంచిన అమ్మకన్నా నిన్నెక్కువ అభిమానించాను. అదృష్టం అనుకున్నాను. కానీ నా తెలివితేటలు మూర్తీభవించిన నువ్వు నా తండ్రివి అవడం నా అదృష్టం. ప్రాణంలో ప్రాణంగా ఇన్నాళ్ళూ బ్రతికిన స్నేహితుడ్ని మింగేసే కొండచిలువంత భయంకరమైనది అనుకోలేదు."

"అలా అనుకోవడం నీ అమాయకత్వం. నేను అనుకున్న దాన్ని సాధించడంలో ఏ బంధమూ నన్ను అడ్డుకోలేదు."

"చివరికి కొడుకు కూడా?"

"ఒక్క కొడుకేమిటి? చివరికి భార్యకూడా! ఆ విషయం పాతిక సంవత్సరాల క్రితమే నిరూపణ అయింది కదా!" అంటూ నవ్వేడు. విహారి దిగ్భ్రాంతి చెందాడు.

"నువ్వసలు మనిషివేనా నాన్నా?"

"అవును. మనిషినే! ఈ ప్రపంచంలో మనిషికి కావాల్సిన ఆరు ముఖ్యావసరాలేమిటో తెలుసా? గాలి, నీరు, తిండి, డబ్బు, డబ్బు, డబ్బు, చివర చెప్పిన మూడు అవసరాల కోసం మొదటి మూడు వదిలేసుకో గలిగినవాడే సిసలైన మనిషి. చిన్నప్పటినుంచీ, నేను డబ్బు కోసమే బ్రతికాను. బీదతనం అంటే ఏమిటో తెలిస్తేనే డబ్బు విలువ తెలుస్తుంది. నేను చదివిన న్యాయశాస్త్రం నాకు డబ్బు అవసరాన్ని మరింత తెలియ జెప్పింది. డబ్బుమీద తప్ప మరి దేనిమీదా నాకు ప్రేమ లేదు. నీ తల్లి ద్వారా డబ్బేమీ రాదని తెలిసింది. అందుకే ఆమె జీవితంలోంచి తప్పుకున్నాను. ఇప్పుడు ఏం చెయ్యగలవు నువ్వు? ఏం చేస్తావు నువ్వు?" పరమేశ్వరం గొంతు ఆ గదిలో ప్రతిధ్వనించింది.

విహారి కూడా అంతే ఆవేశంగా మాట్లాడతాడనుకున్నాడు. కానీ దానికి వ్యతిరేకంగా అతడు కామ్‌గా "నాన్నా" అనడంతో ఆశ్చర్యపోయాడు. విహారి మొహం నిర్మలంగా వుంది.

"నాన్నా! కెన్ ఐ ఆస్క్ యూ త్రీ క్వశ్చన్స్ ..... మిమ్మల్ని మూడు ప్రశ్నలు అడగవచ్చునా?"

"ఏమిటవి?"

"ఇన్నాళ్ళు మీరేం చేశారో, ఎలా బ్రతికారో తెలియకుండా అమ్మ మిమ్మల్ని తన జీవితంలోకి ఎందుకు ఆహ్వానించింది?"

"భర్తని కాబట్టి ---" నిర్లక్ష్యంగా అన్నాడు.

ప్రేమతో అదరించింది?"

"కొడుకుని కాబట్టి..... "

"చివరి ప్రశ్న - స్వామికి మీకూ ఏమిటి సంబంధం?"

"ఆయన నా గాడ్‌ఫాదర్. నేను బికారిగా వున్న రోజుల్లో నా తెలివితేటలు గుర్తించిన మొదటి వ్యక్తి. పరమపద సోపానంలో నన్ను పై అంతస్థుకి తీసుకువెళ్ళాడు. చట్టంతో తనకి నేను కల్పిస్తున్న రక్షణకి ప్రతిగా సమాజంలో నాకుస్థానం కల్గించాడు. ఒక స్వంత తమ్ముడిలా నన్ను చూసుకుంటూ వచ్చాడు."

"కానీ నీలాంటి స్వంత తమ్ముడే ఒకడు అక్కడ ఆస్పత్రిలో తన రహస్యాలు బయట పెడతాడేమో అన్న అనుమానం రాగానే, మరో తమ్ముడిచేత అతడిని చంపించడం ఎలా - అని ఆలోచిస్తున్నాడు ..... చూశావా నాన్నా మన ఇంటికి ఆ ఇంటికీ వున్న తేడా! ఈ యిల్లు ప్రేమా ఆప్యాయతలు పదిలంగా అల్లుకున్న పొదరిల్లు. ఆ ఇల్లు ఏ క్షణం కూలిపోతుందో తెలియని లక్క ఇల్లు. ఇక్కడ బంధాలకు తప్పుచేస్తే ప్రేమగా తిడతాం. అక్కడ తప్పుచేస్తే లేదా అవసరం తీరిపోతే అడ్డు తొలగిస్తారు. ఈ ప్రేమ, మమత, ఆప్యాయత లేని మనిషికి నైతిక ధర్మాన్ని, కట్టుబాట్లని బోధిస్తూ వుంటాయి. అవే లేకపోతే ఈపాటికి ప్రతి వాడూ ఒక తుపాకో, కత్తో తీసుకుని డబ్బు సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకునేవాడు.

"భేష్" వెనుకనుంచి వినిపించింది. స్వామి చప్పట్లు కొడుతూ మరోసారి "భేష్" అన్నాడు. అతడు తమ ఇంట్లో వున్నాడని వూహించని విహారి క్షణం బిత్తరపోయినా, వెంటనే తేరుకున్నాడు. అతడి కోపం ద్విగుణీకృతమైంది. ఈ లోపులో స్వామి అన్నాడు-

"పరమేశ్వరం! ఇన్ని తెలివితేటలున్న కొడుకుని కన్నందుకు చాలా సంతోషంగా వుంది. పోతే మీ వాడు ఇంకా చిన్నపిల్లాడిలా, చిన్న మెదడుతో, యువరక్తపు ఆవేశంలో ఆలోచిస్తున్నారు. కొంచెం పాఠాలు చెప్పాలి" అని విహారివైపు తిరిగి, "నువ్వు నాది లక్క యిల్లు అన్నావు కదూ ..... చాలా అజ్ఞానంతో కూడుకున్న మాట అది. నాది నాలుగు స్థంభాల మీద నిర్మింపబడిన పటిష్టమైన భవనం ..... ఈ దేశపు రాజ్యాంగమంత పటిష్టమైన భవనం అది."

"ఎంత గట్టి భవనమైనా, తెలివి తేటలనే గునపంతో తవ్వి, పట్టుదల అనే డైనమేట్‌తో పేలిస్తే కూలిపోక తప్పదు."

"అదే జరిగిన మరుక్షణం నీ తల్లి నుదుటన కొత్తగా చేరిన బొట్టు చెరిగిపోతుంది. పట్టుచీరలా చుట్టుకున్న ఆనందం తొలగిపోయి వైధవ్యం మళ్ళీ మిగులుతుంది" అంటూ నవ్వేడు. "నువ్వు నీ ప్రయత్నాలు ప్రారంభించిన రోజున - అలా తెలిసిన మరుక్షణం నీ తల్లికి తన భర్త ఎటువంటివాడో తెలుస్తుంది. ఏం చేస్తుంది ఆవిడ? న్యాయం కోసం, ధర్మం కోసం భర్తని వదిలేస్తుందా? కొడుకు పక్షాన నిలబడుతుందా? అసలావిడ గుండె ఈ షాక్‌కి తట్టుకోగలుగుతుందా? అయినా భర్త పోవడం వేరు, భర్త వదిలేయడం వేరు. సమాజంలో నీ

అని అందరూ చెవులు కొరుక్కుంటారు. చూశావా విహారి నిన్నెంత ఇరుకున పెట్టానో ..... నన్ను లోయలోకి తోసినందుకు ఇదీ ప్రతిఫలం. ఇకనుంచి అనుక్షణం నిన్ను నరకయాతన పెడతాడు నీ తండ్రి. ఇదంతా భరించలేక ఏ క్షణమైతే నువ్వు నీ తండ్రి మీద తిరగబడి విజయం సాధిస్తావో, ఆ క్షణం నీ తల్లి విధవరాలవుతుంది. నీ తల్లి బొట్టుని నువ్వే చెరిపేసిన వాడివి అవుతావు. భర్త చిన్నప్పుడే పోవడం వేరు. పోయాడనుకున్న భర్త తిరిగి దొరికాక నిజంగా ఇంకొకసారి పోవడం వేరు. చెప్పు ..... ఆవిడని నీ చేతుల్లో విధవరాల్ని చేస్తావా? ఏ పురాణాల్లోనూ, ఏ శాస్త్రాల్లోనూ ఏ తల్లికీ ఏ కొడుకూ యివ్వని "బొట్టు చెరపడం" అనే బహుమతిని నువ్విస్తావా?"

"అనంతానంతస్వామి అని పేరు పెట్టుకున్నందుకు శాస్త్రాల్నీ పురాణాల్నీ బాగా విశదీకరించావు. నేను చెప్పేది కూడా విను - నా తండ్రిని నీ భవంతిపై అంతస్థులో బంధించావు. కాళ్ళను 'హోదా' అనే అడుసులోనూ, చేతుల్ని 'డబ్బు' అనే సంకెళ్ళలోనూ బిగించావు. నా తండ్రిని ఆ శృంఖలాల్నుంచి తప్పించి, ఆ అంతస్థులన్నీ దింపి, ఒక మామూలు మనిషిగా నా తల్లికి అప్పగిస్తాను. ఏ పురాణాల్లోనూ, ఏ శాస్త్రాల్లోనూ ఏ కొడుకూ ఏ తల్లికి ఇవ్వని 'భర్త' అనే బహుమతినేనిస్తాను ..... "

స్వామి బిగ్గరగా నవ్వాడు. "విహారీ ....! నా నాలుగో స్థంభం ఏదో ప్రవల్లికకి మాత్రమే చెప్పాను. ఇప్పుడు నీకూ చెప్తాను విను. నా నాలుగో స్థంభం నువ్వు-"

"నేనా?"

"అవును - నీలాంటి సామాన్యుడు. తన వీపుమీద మమ్మల్ని పెట్టుకుని మోస్తున్నాడు. మా తెలివికి లొంగిపోయి పన్నుల రూపంలో డబ్బులు ఇస్తూ మా సౌభాగ్యానికి సోపానాలు కడుతున్న అమాయకుడు. మా రాజకీయానికి పొంగిపోయి, అదే స్వర్గమనుకుని ఓట్లు వేస్తూ మాకు అధికారం కట్టబెడుతున్న దౌర్భాగ్యుడు మేము చేస్తున్నదంతా న్యాయం అని నమ్మినవాడు. వాడు పిరికివాడు, వాడు అజ్ఞాని, వాడు భయస్తుడు. అలాంటి ఆలోచనా రహితుల నుంచి విడివడి కావాలంటే నువ్వూరా. ఈ భవంతిలో కావలసినన్ని సుఖాలున్నాయి. కోరినంత డబ్బు వుంది."

"మనిషికి డబ్బొక్కటే కాదు. చాలా కావాలి."

"ఆ చాలా కావాలంటే డబ్బు కావాలి."

"ఆ డబ్బుతో పాటు నైతిక విలువలు కూడా కావాలి."

"తాతలు సంపాదించిన ఆస్థి ఖర్చు పెడుతూ రోడ్ల మీద డాన్సులు స్టేజీమీద నాటకాలు ఆడేవాడివి నువ్వు మాట్లాడుతున్నావా 'విలువల' గురించి ..... తపోప్పొ ఒపోప్పొ ..... ప్రాణాలు పణంగా పెట్టి మేం కష్టపడతాం - కష్టానికి ఫలితం అనుభవిస్తాం ..... అంతేకానీ తిని కూర్చుని కబుర్లు చెప్పం ..... "

విహారి తెల్లబోయాడు. స్వామి మాటలు బాణాల్లా గుండెల్లో తగిలాయి. ఇంతవరకూ తనీ

అది తట్టలేదు.